
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 36.0 కనిష్ఠం : 24.0
ANDHRAJYOTHY
5

జోగులాంబ గద్వాల జిల్లా వార్తలు
శుక్రవారం 11 ఏప్రిల్ 2025

కన్వేయర్ బెల్ట్ పొడిగింపు పూర్తి

- నేటి నుంచి సహాయక చర్యలు ముమ్మరం
- ఆరు మంది కార్మికుల కోసం కొనసాగుతున్న అన్వేషణ
- ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి

6





సిరసనగండ్ల రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

వైభవంగా రథోత్సవం



చారకొండ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): నాగర్ కర్నూల్ జిల్లా, చారకొండ మండలంలోని సిరసన గండ్ల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవా లు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం తెల్లవారు జామున పెద్దరథాన్ని (రథోత్సవం) వేలాది మంది భక్తుల మధ్య ఊరేగించారు. శివాలయం, దత్తాత్రేయ, ముక్కిడి పోచమ్మ ఆలయాల సమీపం నుంచి రథాన్ని మళ్లీ దేవాలయం వరకు లాగారు. ఆలయ అర్చకులు స్వామి వారి ఉత్సవ మూర్తులను గర్భగుడిలోకి తీసుకెళ్లారు. ఆలయ సమీపంలోని ముక్కిడి పోచమ్మ, శివాలయం, దత్తాత్రేయ, శివాలయం, ఆలయం దిగువ నున్న మైసమ్మ దేవాలయాల్లో భక్తులు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అఖండ గుట్టపై గండదీపాన్ని దర్శించుకొని మొక్కు లు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో ఆలయ మేనేజర్ నిరంజన్, కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డేరం రామశర్మ, ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నీడ.. నీరు.. లేదు

- 'ఉపాధి హామీ'కి వసతులు కరువు

- ఎండకు అలమటిస్తున్న ఉపాధి హామీ కూలీలు
- ఇంటి నుంచే తెచ్చుకుంటున్న తాగు నీరు
- కొసిరి కొసిరి తాగుతున్న పరిస్థితి
- అందుబాటులో లేని మెడికల్ కిట్లు..
- అరకొర ఓఆర్ఎస్ ప్యాకెట్లతో సరి
- 6 వారాలుగా అందని కూలీ డబ్బులు
- తల్లుల స్థానంలో ఇంటర్ విద్యార్థులు పనికి
- 'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో పలు విషయాలు బహిర్గతం

- పూర్తి వివరాలు 7వ పేజీలో..

ఆంధ్రజ్యోతి విజిట్



అచ్చంపేట మండలం లింగోటంలో పనులు చేస్తున్న కూలీలు

ఖిల్లాఘణపురం : రుక్కన్నపల్లి లో ఉపాధి హామీ పనుల్లో కూలీలు

అసలే ఎండ సెగలు.. ఆపై తడారుతున్న గొంతులు.. అందునా మట్టి పనులు.. వెరసి ఉపాధి కూలీలు పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదు. 40 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కరువయ్యాయి. ఇళ్ల నుంచి తెచ్చుకున్న బాటిల్ నీటినే కొసిరి కొసిరి తాగాల్సిన పరిస్థితి.. కొద్దిసేపు నీడలో సేదదీరుదామంటే అదీ లేకపాయె.. ఇక పనిచేస్తున్న సమయంలో గడ్డపార, పార తగిలి గాయాలైతే మెడికల్ కిట్లూ అందుబాటులో లేవు.. చేసిన పనికి కొన్ని చోట్ల డబ్బులు కూడా రాని పరిస్థితి.. ఇలా జాతీయ ఉపాధి హామీ కూలీలు పడుతున్న కష్టాలపై గురువారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేయగా.. పలు ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. ఎండల నేపథ్యంలో ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉపాధి పనులు చేస్తున్నారు. కొన్నిచోట్ల తల్లుల స్థానంలో ఇంటర్ విద్యార్థులు కూలీ పని చేస్తూ కనిపించారు. మస్టర్‌లో మాత్రం హాజరు తల్లులకు వేస్తుండటం గమనార్హం. - న్యూస్ నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి



మల్దకల్ మండలం రావుల చెరువులో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు



కల్వకుర్తి: జిల్లెల్ల గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ఆదుకున్న ఆఖరి తడి

- ఆర్‌డీఎస్ పరిధిలో 8 వేల ఎకరాలకు సాగు నీరు
- 2 టీఎంసీలకు ఇండెంట్ పెట్టిన ఏపీ ప్రభుత్వం
- ఈ నెల 3 నుంచి పొలాలకు పారుతున్న నీరు

ఆర్‌డీఎస్ డీ-19 వద్ద కోతకు సిద్ధంగా వరి పంట



ఆర్‌డీఎస్ రైతులు యాసంగిలో సాగుచేసిన పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చివరి తడికోసం ఎదురుచూశారు. ఆఖరు తడి అందించకపోతే పంటలు ఎండి పెట్టుబడి కూడా ఎల్లదని ఆందోళన చెందారు. చివరి ప్రయత్నంగా జిల్లా అధికారులు, నాయకులకు వారి సమస్యను విన్నవించుకున్నారు. వారు స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యను వివరించి ఏపీ అధికారులు, నాయకులతో మాట్లాడి ఏపీ వాటాగా రావలసిన 2 టీఎంసీల నీటికి ఇండెంట్ పెట్టించేందుకు కృషి చేశారు. దీంతో కర్ణాటక ప్రభుత్వం టీబీ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేసింది. చివరి దశలో ఉన్న దాదాపు 8 వేల ఎకరాల పంటలకు సాగునీరు పారించారు. పంటలు ఎండుతాయనుకున్న సమయంలో నీరు రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- అయిజ టౌన్, ఆంధ్రజ్యోతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం మనదే..

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

రేవల్లి ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులదే విజయమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ధీమావ్యక్తం చేశారు. గురువారం వనపర్తి జిల్లా ఏదుల, రేవల్లి మండ లాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ రజోత్సవ సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉమ్మడి జిల్లాకు తలమానికంగా ఉన్న ఏదుల రిజర్వాయర్ కేసీఆర్ ఆశీస్సులతో పూర్తి చేశామని, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల అనుసంధానంతో కరువు తొలిగిపోయే విధంగా రూ. 600 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్టు పూర్తియ్యేదని అన్నారు. కష్టకాలంలో పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృ ద్ధి బాటలు వేయాలని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ ఎస్ రజోత్సవ సభకు ప్రతీపల్లె నుంచి జనం భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్ర మంలో నాగం తిరుపతిరెడ్డి శ్రీధర్, అశోక్, దొడ్ల రాము లు, భీమన్న, సేనాపతి శివరారెండ్డి, మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచులు ఉన్నారు.



మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

చల్లబడ్డ వాతావరణం

- మహబూబ్‌నగర్ జిల్లాలో గరిష్ఠంగా 39.9 డిగ్రీలు నమోదు

కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురంలో ఘటన

6

సామర్థ్యం.. పెరిగేనా..?

- గట్టు ఎత్తిపోతల పెంపుపై నేడు స్టాండింగ్ కౌన్సిల్ భేటీ
- 1.3 టీఎంసీలను 3 టీఎంసీలకు పెంచాలనే ప్రతిపాదనలు
- అంతర్రాష్ట్ర ప్రాజెక్టు ప్రతిపాదన కూడా అటకెక్కినట్లే...
- లీకేజీల ర్యాలంపాడు రిజర్వాయరే ఈ ఎత్తిపోతలకు దిక్కు
- ప్రతిపాదనల నేపథ్యంలో మందకొడిగా సాగుతున్న పనులు



కేటీదొడ్డి మండలం మల్లాపురం తండా గజ్జలమ్మ గట్టు దగ్గర నిర్మాణ దశలో ఉన్న రిజర్వాయర్ కట్టకు నల్లమట్టి వేసిన దృశ్యం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి జిల్లాలో తీవ్ర కరువు ఉన్న మండలాల్లో గట్టు ఉమ్మడి మండలం ప్రధానమైనది.. దాదాపు మూ డు దశాబ్దాలుగా గట్టు మండలానికి సాగునీరు అందించాలనే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ చాలా ఏళ్లు పట్టాలెక్కలేదు. గత ప్రభుత్వ హయాంలో నల సోమనాద్రి పేరుతో గట్టు ఎత్తిపోతల పథ కానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటివర కు దాదాపు ఏడేళ్లుగా 40శాతం పనులు మాత్ర మే పూర్తయ్యాయి. నిధుల కొరత, బిల్లులు చెల్లించకపో వడం వంటి సమస్యలతో ఆల స్యంగా ప్రారంభయ్యాయి. అయితే ఈ ఎత్తిపోతల పథకం సామర్థ్యం 1.3 టీఎంసీ లు కాగా.. దాన్ని పెంచాలని ప్రతిపాదనలు ఉన్నాయి. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం నుంచి నీటిని తీసుకుని దాదాపు 3 టీఎంసీ లతో రిజర్వాయర్ నిర్మించాలనే అంచనా వేయగా.. ప్రస్తుతం ప్రభు త్వం స్థాయిలో ఉంది. అయితే ఇదే విషయమై స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ భేటీ హైదరాబాద్‌లో శుక్ర వారం జరగనుంది. ఈ సమావేశం లోనే గట్టు ఎత్తి పోతల పథకం సామర్థ్యం పెంపునకు గ్రీన్ సిగ్నల్ రావొచ్చని అభిప్రా యం ఉంది. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఇప్పటికే గట్టు ఎత్తిపోతల పథకంపై రెండు ప్రణాళికలను ప్రభుత్వం ముందుం చారు. వాటిలో ఈ సామర్థ్యం పెంపు ద్వారా గట్టు, కేటీదొడ్డి మండలాల్లోని నిర్దేశిత 33వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి

- మిగతా 6లో..



గట్టు ఎత్తిపోతల నిర్మిస్తున్న ప్రాంతం ఇదే..

ర్యాలంపాడును పరిశీలించిన పుణే నిపుణులు

- లీకేజీలకు కారణమైన మట్టి నమూనాల పరిశీలన
- త్వరలో చీఫ్ ఇంజనీర్‌కు నివేదిక పంపిస్తాం: బృందం



ర్యాలంపాడు కట్ట కింది భాగాన్ని పరిశీలిస్తున్న నిపుణుల బృందం

గద్వాల, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): నెట్టెంపాడు ప్రాజెక్టులో భాగమైన ర్యాలం పాడు రిజర్వాయర్‌ను గురువారం సెంట్రల్ వాటర్ పవర్ రిసోర్స్ స్టేషన్‌కు చెందిన నిపుణులు పరిశీలించారు. పీజేపీ ఎస్ఈ రహీముద్దీన్ వారికి ర్యాలం పాడు రిజర్వాయర్ నిర్మాణం గురించి వివరించారు. అనంతరం నిపుణులు రిజర్వా యర్ కట్టను పరిశీలించి కట్ట కింది భాగంలోని మట్టి నమూనాలను సేకరించారు. నిర్మాణానికి ఎక్కడినుంచి మట్టిని తీసుకువచ్చారో ఆ ప్రదేశంలోని నమూనాలను కూడా సేకరించారు. ఈ సందర్భంగా పుణే నిపుణుల కమిటీలోని సభ్యుడు డాక్టర్ నర్సయ్య మాట్లాడుతూ.. ర్యాలంపాడు రిజర్వాయర్ కట్టకింద లీకేజీలు, ప్రస్తుతం కండిషన్, మట్టి ఇన్వెష్టిగేషన్, ఎమర్జెన్సీ యాక్షన్ ప్లాన్, ఫీల్డ్ అబ్జర్వేషన్, జియోలా జికల్ కండిషన్‌లను పరిశీలన చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ముచ్చోనిపల్లి రిజర్వాయర్ లీకేజీలకు కారణాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. రెండింటి విశ్లేషణ తర్వాతే నివేదికను పంపిస్తామని వివరించారు. ఈ నివేదిక పరిష్కార మార్గాలను చూపిస్తుందని తెలిపారు. ఈ పరిశీలనలో నిపుణులు డాక్టర్ మందిర మజుమ్‌దేర్, సంజయ్ బులే, డాక్టర్ సునీల్ పిళ్లై, డాక్టర్ తనుశ్రీ సమంతలు ఉన్నారు. వారి వెంట సీఈ సత్యనారాయణరెడ్డి, ఈఈ సంజీవ్ ప్రసాద్, డిప్యూటీ ఈఈ శివప్ప, ఏఈ అదిత్యకుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

యువ వికాసం

- స్వయం ఉపాధి పథకాలకు పోటెత్తుతున్న దరఖాస్తులు
- జిల్లాలో గురువారం నాటికి 14,700 దరఖాస్తులు
- వ్యవసాయ అనుబంధ రంగాలకు పెద్దపీట

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి నాగర్‌కర్నూల్ జిల్లాలో భారీగా స్పందన లభిస్తోంది. పీజీలు, డిగ్రీలు, అనేక టెక్నికల్ కోర్సులు చేసినా సర్కార్ కొలువు దొరకక ఆందోళన చెందుతున్న నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకం పట్ల ప్రత్యేక ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్‌లలో మీ సేవ కేంద్రాలు దరఖాస్తుల కోసం వచ్చే వారితో కిక్కిరిసి పోతున్నాయి.

ఇప్పటికే 14,700 దరఖాస్తులు

రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య నాగర్ కర్నూల్‌లో ప్రతీరోజు పెరుగుతోంది. గురు వారం సాయంత్రం నాటికి 14,700 మంది వివిధ స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అచ్చంపేట మండ లంలో 525, అర్బన్‌లో 273, అమ్రాబాద్‌లో 368, బల్మూరులో 654, బిజినేపల్లిలో 1126, చారకొండలో 594, కల్వకుర్తిలో 828, అర్బన్‌లో 369, కోడేరులో 615, కొల్లాపూర్‌లో 994, అర్బన్‌లో 297, లింగాలలో 500, నాగ ర్‌కర్నూల్‌లో 1007, అర్బన్‌లో 132, పదరలో 219, పెద్దకొత్తపల్లిలో 931, పెంట్లవెల్లిలో 490, తెలకపల్లిలో 830, తిమ్మాజిపేటలో 368, ఉప్పునుంతల 517, ఊర్కొండ 318, వంగూరు 741, వెల్దండ మండలంలో 610 దరఖాస్తులు కలుపుకుని ఆన్‌లైన్‌లో 14వేల 30 నమోదు కాగా మిగతావి ఆఫ్‌లైన్‌లో ఉన్నాయి.



రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకుంటున్న యువకులు

చికెన్ సెంటర్ కోసం దరఖాస్తు చేశాను



నేను డిగ్రీ చదివాను. ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాల కోసం ప్రయత్నించాను. ఎక్కడ అవకాశం లభించలేదు. స్వయం ఉపాధి కోసం చికెన్‌షాపు పెట్టాలని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్నాను.

. బాలనాగి, మంతటి, నాగర్‌కర్నూల్ మండలం

టైలరింగ్ కోసం..



నేను డిగ్రీ పూర్తి చేశారు. ఇన్ని రోజులు పరీక్షలు రాశాను, ఉద్యోగం రాలేదు. స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకంలో టైలరింగ్ లోన్ కోసం దరఖాస్తు చేశాను.

- పార్వతమ్మ, చందుపట్ల, నాగర్‌కర్నూల్ మండలం

ఆన్‌లైన్ టెండర్లకు మంగళం

- అధికారుల మాయాజాలంతో ఆఫ్‌లైన్‌లో పనుల అప్పగింత
- అధికారుల అండదండలతో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

6

క్రైం కార్నర్

రైలుకిందపడి విద్యార్థి ఆత్మహత్య

అలంపూరుచౌరస్తా, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఉండవల్లి మండలంలోని జోగుళాంబ రైల్వే హాల్ట్ సమీపంలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే కానిస్టేబుల్ అశోక్‌కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. కర్నూలు నగరంలోని అబ్బాస్‌నగర్‌కు చెందిన కుమ్మరి నరసింహ(20) పట్టణంలోని ప్రైవేట్ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్స్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ఇటీవల వచ్చిన పరీక్ష ఫలితాల్లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయ్యాడు. దీనికితోడు నాలుగునెలల క్రితం తండ్రి చౌదయ్య మరణం అతడిని కుంగదీసింది. ఈనేపథ్యంలోనే మనస్తాపం చెందిన నరసింహ బుధవారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బుధవారం అర్ధరాత్రి జోగుళాంబ రైల్వే హాల్ట్ సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

కడుపునొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

నాగర్‌కర్నూల్ క్రైం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : కడుపునొప్పి భరించలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. ఎస్ఐ గోవర్ధన్ గురువారం తెలిపిన వివరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన కావలి శాంతమ్మ (34) కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఈ నెల 8న కడుపునొప్పి తీవ్రం కావడంతో ఉదయం 7 గంటల సమయంలో ఏడుస్తూ పొలానికి వెళ్లింది. అక్కడ పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు గమనించి, జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఆమె తల్లి ఆలివేలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. మృతురాలికి భర్త చెన్నయ్యతో పాటు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

చెరువులో ఈదుతుండగా ఫిట్స్‌తో వ్యక్తి మృతి

గోపాల్‌పేట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : చేపల వేట కోసం వెళ్లి చెరువులో ఈతకొడుతుండగా, ఫిట్స్ వచ్చి ఓ వ్యక్తి మృతి చెందాడు. వనపర్తి జిల్లా, గోపాల్‌పేట మండలంలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పొలికెపాడు గ్రామానికి చెందిన మిద్దె చిన్న రాములు (45) మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పొలం దగ్గరకు వెళ్తున్నట్లు కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లాడు. కానీ రాత్రి అయిన ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బుధవారం ఉదయమే పొలం వద్దకు వెళ్లి చూడగా పక్కనే చెరువు కట్టపై పంచ, అంగి, బీడీ కట్ట, చెప్పులు కనిపించాయి. దీంతో చిన్న రాములు చేపల కోసం చెరువులోకి దిగి ఉండొచ్చన్న అనుమానంతో నీటిలో గాలించారు. కానీ ఫలితం లేకపోయింది. గురువారం ఉదయం ఆయన మృతదేహం నీటిపై తేలింది. ఈత వచ్చిన రాములకు అప్పుడప్పుడు ఫిట్స్ వస్తుంటాయని, చేపలు పడుతుండగా ఫిట్స్ వచ్చి నీటిలో మునిగి చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

పెద్దమందడి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లా, పెద్దమందడి మండల కేంద్రంలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన జంగం తెలుగు చెన్న రాముడు(45) ఏడాదిన్నర క్రితం ఇంటి నిర్మాణం కోసం అప్పు చేశాడు. అప్పులు తీర్చేందుకు పని కోసం హైదరాబాద్‌కు వెళ్లాడు. ఎంత పని చేసినా, అప్పులు తీర్చలేక పోతున్నానని మనస్తాపానికి గురయ్యాడు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాల్య వివాహం అడ్డగింత

నాగర్‌కర్నూల్ క్రైం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహాన్ని షీటీం అధికారులు అడ్డుకున్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం, బిజినేపల్లి మండలంలో గురువారం ఈ సంఘటన జరిగింది. షీటీం అధికారి గూట వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికతో నాగర్‌కర్నూల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడితో పెళ్లి చేసేందుకు కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న షీటీమ్ అధికారి వెంకటయ్య రంగంలోకి దిగి వివాహాన్ని నిలిపివేశారు. బాలికను సీడబ్ల్యూసీ కమిటీకి అప్పజెప్పారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే 1098కు సమాచారమందించాలని కోరారు. కార్యక్రమంలో చైల్డ్‌హెల్ప్ లైన్ సభ్యులు మధు, ప్రమీల పాల్గొన్నారు.

ఆదుకున్న ఆఖరి తడి

- ఆర్‌డీఎస్ పరిధిలో 8 వేల ఎకరాలకు సాగు నీరు
- 2 టీఎంసీలకు ఇండెంట్ పెట్టిన ఏపీ ప్రభుత్వం
- ఈ నెల 3 నుంచి పొలాలకు పారుతున్న నీరు



డీ-16 వద్ద నిండుగా ప్రవహిస్తున్న ఆర్‌డీఎస్ కాలువ

అయిజ టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఆర్‌డీఎస్ రైతులను ఆఖరు తడి ఆదుకున్నది. యాసంగి సీజన్‌లో వేసుకున్న వివిధ పంటలు చేతికందే దశలో ఉండగా, ఆర్‌డీఎస్‌కు రావలసిన తెలంగాణ వాటా ఇండెంట్ పూర్తయ్యింది. మరో 15 రోజులు సాగు నీరు అందింతే చాలనుకున్న సమయంలో సాగునీరు నిలిచిపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు. మార్చి 22వ, తేదీలోపే కాలువలో పారుదల మందగించటంతో ఆర్‌డీఎస్ రైతులు జోగుళాంబ గద్వాల కలెక్టర్, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌లకు సమస్యను విన్నవించుకున్నారు. పంటలను కాపాడేందుకు కర్ణాటకలోని టీబీ డ్యామ్ నుంచి ఏపీ వాటాగా 2 టీఎంసీల నీటిని విడుదల చేయించడమే ఏకైక అవకాశం. ఆర్‌డీఎస్ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విషయం తెలిపారు. దీంతో స్పందించిన ప్రభుత్వ పెద్దలు, రాష్ట్ర స్థాయి నాయకులు ఏపీ అధికారులు, నాయకులతో మాట్లాడారు. వారి వాటాగా రావలసిన 2 టీఎంసీల నీటికి ఇండెంట్ పెట్టేందుకు కృషి చేశారు. ఏపీ ప్రభుత్వం పెట్టిన ఇండెంట్‌కు అనుగుణంగా మార్చి నెల 29, 30, 31 తేదీలతో పాటూ ఏప్రిల్ 1వ తేదీల్లో రోజుకు 5వేల క్యూసెక్కుల నీరు వదలటంతో పాటు, ఏప్రిల్ 2వ తేదీన 3,800 క్యూసెక్కుల నీటిని టీబీ డ్యామ్ నుంచి విడుదల చేశారు. ఈ నీరు రాజోళిబండ ఆనకట్ట నుంచి తెలంగాణ పరిధిలోని ఆర్‌డీఎస్ డీ-12కు ఏప్రిల్ 3వ తేదీన చేరుకోవటంతో చివరి దశలో ఉన్న దాదాపు 8 వేల ఎకరాల పంటలకు సాగునీరు అందింది.

వారం రోజులుగా డీ-20 వరకు నీరు పారుతుండటంతో పంటలకు చివరి తడులను 90 శాతం మంది రైతులు పారించుకున్నారు. మిగిలిన 10 శాతం రైతులు కూడా మరో వారం రోజుల్లో పారించుకునే అవకాశం ఉంది. దీంతో యాసంగి పంటలు చేతికి అందనున్నాయి.

మల్లమ్మకుంట', 'చిన్నోనిపల్లి'లతో కష్టాలకు చెక్

ఆర్‌డీఎస్ పరిధిలో రైతులు సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొనేది చివరి ఒకటి, రెండు తడులకే. ఏపీ వాటాగా ఉన్న రెండు టీఎంసీల నీరే ఈ ఏడాది యాసంగి రైతులను ఆదుకుని 8 వేల ఎకరాల్లో పంటలను బతికించింది. అందుకే యాసంగిలో రెండు టీఎంసీల నీరు నిల్వ ఉంచుకునే అవకాశం ఉన్న మల్లమ్మకుంట రిజర్వాయర్, చిన్నోనిపల్లి లింక్ కెనాల్‌ల పనులు పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మల్లమ్మ కుంట రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 1.02 టీఎంసీలు కాగా, కష్టకాలంలో ఈ నీటితో 10 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుంది. చిన్నోనిపల్లి రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 1.5 టీఎంసీలు. కానీ అధికారిక లెక్కల ప్రకారం ఈ రిజర్వాయర్ కింద ఆరు వేల ఎకరాల సాగుభూమి మాత్రమే ఉంది. కానీ ఈ నీటితో 15 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కావున ఈ రిజర్వాయర్ నుంచి ఆర్‌డీఎస్‌కు లింక్ కెనాల్ ఏర్పాటు చేస్తే మరో 9 వేల ఎకరాలకు సాగునీరు అందించే వీలు ఏర్పడుతుంది. అంటే ఈ రెండు రిజర్వాయర్‌లు వినియోగంలోకి వస్తే దాదాపు 19 వేల ఎకరాలకు ఇటువంటి చివరి దశ కష్టకాలంలో సాగునీరు అందించి రైతులను కాపాడే అవకాశం ఏర్పడుతుంది.

మూడున్నర ఎకరాలకు నీరు



నాకున్న మూడున్నర ఎకరాల్లో వరి సాగు చేశాను. పంట పొట్ట దశలో ఉన్నప్పుడు ఆర్‌డీఎస్‌కు నీరు బంద్ అయ్యింది. అప్పటికే రూ. 1.05 లక్షలు పెట్టుబడి పెట్టాను. ఇక అప్పులు తప్పవని దిగులు చెందాను. కానీ ఏపీ వాటాగా ఉన్న 2 టీఎంసీల సాగునీరు విడుదల కావటంతో పంటకు చివరి తడిని పారించుకున్నాను. మా ఊరో 9 వందల ఎకరాలకు సాగునీరు అందింది.

- శ్రీనివాసులు, రైతు, పులికల్, అయిజ మండలం

పంటను కాపాడుకున్నా



చివరి తడి సాగునీరు విడుదల కాకపోయి ఉంటే 8 ఎకరాల్లో వరి పంట ఎండిపోయేది. అధికారులు, నాయకులు స్పందించి ఏపీ వాటా నీటిని విడుదల చేయించి మా పంటలను కాపాడారు. మా గ్రామంలో కూడా 120 ఎకరాలకు పైగానే చివరితడితో పంటలు చేతికందాయి. చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి ఆర్‌డీఎస్‌కు లింక్ ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తీరుతాయి.

- సోమేశ్వర్‌రెడ్డి, రైతు, కుట్కనూరు, అయిజ మండలం

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం



ఆర్‌డీఎస్ రైతులకు సాగు నీటి ఇబ్బందులు తీరాలంటే 1.2 టీఎంసీల నీటి సామర్థ్యం ఉన్న మల్లమ్మ కుంట రిజర్వాయర్‌ను పూర్తి చేయడంతో పాటూ, చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి ఆర్‌డీఎస్‌కు లింక్ కెనాల్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ పనులకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాం. మల్లమ్మ కుంటకు రూ. 520 కోట్లు, లింక్ కెనాల్ ఏర్పాటుకు రూ. 38 కోట్లతో వేసిన అంచనాలు రాష్ట్ర నీటి పారుదల శాఖ అధికారుల వద్ద ఉన్నాయి. ప్రభుత్వం ఆదేశిస్తే పూర్తి వివరాలు అందిస్తాం.

- విజయ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌డీఎస్ ఈఈ, గద్వాల

ఆన్‌లైన్ టెండర్లకు మంగళం

- అధికారుల మాయాజాలంతో ఆఫ్‌లైన్‌లో పనులు అప్పగింత
- న్యాయం కోసం కోర్టును ఆశ్రయించిన ఓ కాంట్రాక్టర్

దోమలపెంట ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఇంజనీర్లు, ఉద్యోగుల రవాణా సౌకర్యార్థం అద్దె వాహనాల టెండర్ విధానంలో జెన్‌కో అధికారులు నిబంధనలు పాటించడం లేదనే ఆరో పణలు వస్తున్నాయి. అంతే కాకుండా జల విద్యుత్ కేంద్రం పరిధిలో జరిగే కొన్ని పనులను కూడా వారికి కావాల్సిన వారికి కట్టబెట్టి ముడుపులు తీసుకుం టున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థలో అన్ని ప్రాంతాలలో సివిల్ పనులు, మెయింటెనెన్స్ పను లను ఆన్‌లైన్ విధానంలో టెండర్ల వేస్తున్నారు. కానీ శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రం ఈగలపెంటలో మాత్రం జెన్‌కో అధికారులు ఇష్టా రాజ్యంగా వ్యవ హరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

అధికారుల వత్తాసు.. ఈగలపెంట జెన్‌కోలో రెండేళ్ల క్రితం వరకు ఏ పనుల చేయాలన్న, అద్దె వాహనా లు తీసుకోవాలన్నా.. ఆన్‌లైన్ టెండర్ ప్రక్రియ నడిచేది. కానీ రెండు సంవత్సరాలుగా కొం దరు స్థానిక కాంట్రాక్టర్లు అధికారుల మద్దతు తో ఆఫ్‌లైన్‌లో పనులు పంచుకుంటున్నారు. స్థానికేతర కాంట్రాక్టర్లు పనులు చేయకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని కొంద రు స్థానిక కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.

రూ.5 లక్షలకు మించి..: ఏదైనా రూ.5 లక్షలకు మించి పనులు చేపట్టాలంటే తప్పని సరి ఆన్‌లైన్ విధానంలో టెండర్లు వేయాలి. కానీ ఇక్కడి అధికారులు మాత్రం వారికి అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్లకు పనులు దక్కేందుకు రూ.10 లక్షల పనులను మూడు భాగాలుగా విభజించి అప్పగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

నేడు బస్సులు, కార్లకు టెండర్లు

శుక్రవారం ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ విభాగంలో రెండు బస్సులు, ఒక కారు, సివిల్ విభాగంలో ఒక కారుకు సంబంధించి ఆఫ్‌లైన్ ద్వారా పనులు అప్పగించనున్నారు. గతంలో ఇచ్చిన కార్లకు సంబంధించన నోటిఫికేషన్‌ను రాత్రికి రాత్రే మార్చి నూతనంగా మరో షెడ్యూల్‌ను విడుదల చేయడంతో దోమలపెంటకు చెందిన ఓ కాంట్రాక్టర్ కోర్టును ఆశ్రయించాడు. జెన్‌కో సీఎండీకి కూడా ఫిర్యాదు చేయడంతో అధికారులు అతన్ని బుజ్జగించే పనిలో పడ్డారు.

సామర్థ్యం పెరిగేనా..?

(5వ పేజీ తరువాయి)

వస్తుందని భావిస్తున్నారు. అయితే ఇది ఆమోదం తెలిపి.. అడ్డంకులన్నీ తొలిగే సరికి ఇంకా సమయం పట్టనుంది.

అంతర్రాష్ట్ర ప్రాజెక్టు అటకెక్కినట్లే...:

గట్టు ఎత్తిపోతల పథకానికి 2018లో రూ.553 కోట్లతో శంకుస్థాపన చేశారు. మొదటి విడతలో రూ. 3289 కోట్లతో టెండర్లు పిలిచి.. అప్రోచ్ కెనాల్, పంప్‌హౌజ్, బండ్ నిర్మాణం చేపట్టారు. గజ్జలమ్మ గుట్ట దగ్గర 1.32 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ పనులు సాగుతున్నాయి. ఇప్పటికే 40 శాతం పనులు పూర్తయ్యాయి. అయితే గతేడాది కర్ణాటక మంత్రి బోసురాజుతో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేసిన ప్రతిపాదనలపై చర్చించారు. 15 టీఎంసీల సామర్థ్యంతో గట్టు ఎత్తిపోతల పథకాన్ని పెంచి.. కర్ణాటక నుంచి నీటి విడుదలకు ఒప్పిస్తే.. అటు నీటి వనరులు లేని కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలతో పాటు గట్టు, కేటీదొడ్డి, ధరూరు మండలాల్లో సాగునీరు అందించవచ్చని చర్చ జరగ్గా.. తర్వాత ఆ ప్రతిపాదనలు ముందుకు వెళ్లలేదు. అలా చేయడం వల్ల గట్టు ఎత్తు ప్రాంతంలో ఉండటంతో ఆ నీటిని జూరాల, నెట్టెంపాడు ఆయకట్టుకు కూడా ఇచ్చుకోవచ్చనే ప్రతిపాదన ఉండేది. కానీ అవి చర్చ దశలోనే ఉండటంతో.. ఇప్పుడు గట్టు రిజర్వాయర్ సామర్థ్యం 3 టీఎంసీలకు పెంచడంపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టారు. ఇందుకు రూ.1500 కోట్లు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. అప్రూవల్ వస్తే మాత్రం రెండు మండలాల్లో కరువు పరిస్థితుల్లో మార్పునకు అవకాశం ఉంది.

లీకేజీలతోనే సమస్య...

ఏళ్లుగా పెండింగ్ ప్రాజెక్టులుగా మారి.. స్వరాష్ట్రం ఏర్పడిన అయిదేళ్ల తర్వాత ప్రారంభించుకున్న నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి ఇంకా గ్రహణం వీడటం లేదనే చెప్పాలి. ఇప్పుడు ఇది గట్టు ఎత్తిపోతల పథకానికి కూడా చాలా కీలకం.. ప్రస్తుతం ఉన్న కేటాయింపులు 1.32 టీఎంసీలతో పాటు.. ఒక వేళ సామర్థ్యం పెరిగితే 3 టీఎంసీలకు ర్యాలంపాడు రిజర్వాయర్ ఆధారం.. అయితే దాదాపు ఆరేళ్లుగా ర్యాలంపాడు రిజర్వాయర్ కట్ట లీకేజీలు అవుతున్నాయి. 4 టీఎంసీల సామర్థ్యం కలిగిన ర్యాలంపాడు రిజర్వాయర్‌లో 2 టీఎంసీలు మాత్రమే నిల్వ చేస్తున్నారు. గట్టు ఎత్తిపోతలకు కేటాయించిన 1.32 టీఎంసీలను కూడా ఇక్కడి నుంచే పంపించాలంటే ముందుగా ర్యాలంపాడు లీకేజీలను అరికట్టాలి. ఇప్పటికే మూడు, నాలుగు సార్లు అంచనాలను సవరించి.. చివరగా రూ. 144 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయగా.. అవి ఆమోదం పొందాల్సి ఉంది. అదే సమయంలో ర్యాలంపాడు లీకేజీలను పరిశీలించడానికి కూడా పూణె నుంచి శాస్త్రవేత్తల బృందం గురువారం నుంచి పర్యటిస్తుంది.

చల్లబడ్డ వాతావరణం

- మహబూబ్‌నగర్ జిల్లాలో గరిష్ఠంగా 39.9 డిగ్రీలు నమోదు

నారాయణపేట/వనపర్తి అర్బన్/మహబూబ్‌నగర్/గద్వాల, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా గురువారం భానుడు భగభగమని మండాడు. సాయంత్రం అయ్యేసరికి మాత్రం వాతావరణం చల్లబడింది. దీంతో ఉక్కపోత నుంచి ప్రజలు ఉపశమనం పొందారు. సాయంత్రం వాతావరణంలో ఒక్కసారిగా మార్పుచోటుచేసుకున్నది. మేఘావృతం అవడంతో పాటు బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. జిల్లా కేంద్రంలో గాలులు వీచినా పెద్దవర్షం నమోదుకాలేదు. కాసేపు చినుకులు కురిశాయి. దేవరకద్రలో కొద్దిసేపు వర్షం కురవడంతో మార్కెట్‌యార్డ్‌లో ధాన్యం తడిసింది. రైతులు అప్రమత్తమయ్యేలోపు వర్షం కురవడంతో ధాన్యం తడిసిపోయింది. జడ్చర్లలోనూ ఓ మోస్తరు వాన కురిసింది. కాగా వరుసగా రెండ్రోజులుగా ఈదురుగాలులతో అక్కడక్కడ వర్షం కురుస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గాలులకు మామిడికాయలు రాలిపోతున్నాయి. వర్షం కురిస్తే కోతకొచ్చిన వరి పంట పాడవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో గరిష్ఠంగా 39.9, కనిష్ఠంగా 25.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో 39.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ధరూర్‌లో 39.6, కేటీదొడ్డిలో 39.4, అలంపూర్‌లో 39.3, అయిజలో 39 డిగ్రీలు నమోదు అయ్యింది. కనిష్ఠ ఉష్ణోగ్రత 23.3 డిగ్రీలు నమోదు అవుతున్నాయి. వనపర్తి జిల్లా కొత్తకోటలో 39.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత, పీపనగండ్ల మండలంలో 25.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నారాయణపేటలో గరిష్ఠంగా 36 డిగ్రీలు, కనిష్ఠంగా 25 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో గరిష్ఠం 36 డిగ్రీలు, కనిష్ఠం 24 డిగ్రీలు నమోదైంది.

ఉరుములు మెరుపులతో వర్షం



గద్వాలలో కురుస్తున్న వర్షం

గద్వాల, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లాలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భగభగమంటూ దంచి కొట్టిన ఎండ సాయంకాలం ఒక్కసారిగా చల్లబడింది. చల్లటి గాలి వేయడంతో పాటు, రాత్రి 7 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. జిల్లా కేంద్రంతో పాటు, ధరూర్, మరికొన్ని మండలాల్లో వర్షం కురిసింది. నాలుగు రోజుల క్రితం ఇలాగే ఉరుములు, మెరుపులతో పిడుగులు పడి ఇద్దరు మృతి చెందారు. రెండు ఎద్దులు కూడా చనిపోయాయి.

కన్వేయర్ బెల్ట్ పొడిగింపు పూర్తి

- నేటి నుంచి సహాయక చర్యలు ముమ్మరం
- ఆరుగురు కార్మికుల కోసం కొనసాగుతున్న అన్వేషణ
- శిథిలాలు, బురద తొలగింపునకు శ్రమిస్తున్న రెస్క్యూ బృందాలు
- ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి

దోమలపెంట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో (టన్నెల్)లో కన్వేయర్ బెల్ట్ పొడిగింపు పూర్త య్యింది. రెస్క్యూ బృందాలు 4 రోజులు శ్రమించి 13.730 కిలో మీటర్ల నుంచి 13.800 కిలోమీటర్ వరకు బెల్ట్‌ను పొడిగించారు. ప్రస్తుతం బెల్ట్‌ను జాయింట్ చేయడంతో పాటు, గురువారం రాత్రి బెల్ట్ కూలింగ్ పెట్టినట్లు బృందం అధికారులు తెలిపారు. శు క్రవారం నుంచి శిథిలాల తొలగింపు పనులు వేగంగా కొనసాగు తాయని చెప్పారు. మిగిలిన 70 మీటర్ల ప్రాంతంలోని శిథిలాలను పూర్తిగా తొలగిస్తామని తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన 13.936 కిలోమిటర్ల ప్రాంతంలో తవ్వకాలు జరుపే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులో పనులను పూర్తి చేసి, ప్రభుత్వానికి నివేదికను అందించనున్నట్లు సమాచారం.

ప్రమాదానికి 49 రోజులు

శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో (టన్నెల్) ప్రమాదం జరిగి నేటికి 49 రోజులు గడిచింది. టన్నెల్ వద్ద ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి రెస్క్యూ బృందాల అధికారులతో గురువారం సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయక బృం దాలు అవిశ్రాంతంగా శిథిలాల తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యా యని తెలిపారు. శిథిలాల కింద చిక్కులకున్న వారిని గుర్తించి, బయటకు తీసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అవసరమైన సామగ్రిని సమకూర్చు కుంటూ, పనులను పూర్తి చేసేందుకు రెస్క్యూ బృందాలు సమష్టిగా కృషి చేస్తున్నాయన్నారు. ఆర్మీ అధికారులతో పాటు సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం మేనేజర్లు రాజేందర్‌రెడ్డి, మాధవరావు, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, హైడ్రా, రైల్వే అధికారి రవీంద్రనాథ్, జెపీ కంపెనీ ప్రాజెక్టు సీనియర్ ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మనసున్న న్యాయాధికారిణి రాచపూడి శ్రీదేవి



న్యాయాధికారిణి రాచపూడి శ్రీదేవితో బాధితులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మానవ విలువలు అంతరించిపోతున్న నేటి తరుణంలో ఓ మహిళా న్యాయాధికారిణి తనదైన శైలిలో కక్షిదారుల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తున్నారు. భార్యాభర్తల కేసుల్లో తీర్పు ఇచ్చే స్థానంలో ఉండి కూడా కొద్ది సేపు ఆ స్థానం నుంచి పక్కకు తప్పుకుని బాధితుల పక్షాన ఆలోచిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. పాలమూరు కుటుంబ న్యాయస్థానం న్యాయాధికారిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి న్యాయమూర్తి రాచపూడి శ్రీదేవి తనదైన శైలీలో భార్యాభర్తల కేసులను గత న్యాయయూర్తులకు భిన్నంగా పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇటీవల ముగిసిన రంజాన్ మాసంలో ఆ వర్గానికి చెందిన భార్యభర్తల కేసులు పరిష్కరించే క్రమంలో న్యాయమూర్తి ముందుగా మీ పిల్లలకు పవిత్ర రంజాన్ పండుగకు నూతన వస్త్రాలు తెచ్చి ఇవ్వాలని ఇరువర్గాలను ఆదేశించింది. న్యాయాధికారి మాట ప్రకారం వారి తల్లితండ్రులు పిల్లలకు కొత్త బట్టలు ఇప్పించారు. కక్ష్యలు, కార్పన్యాలతో కోర్టుకు వచ్చిన కక్షిదారులను తన మంచి మాటలతో వారిని కొద్ది సేపు మానవత్వంలో ఆలోచించేలా చేస్తుంది. మరికొన్ని కేసులలో పిల్లలను వారి తల్లితండ్రుల వద్ద కూర్చిపెట్టి వారి యోగక్షేమాలు తెలుసుకునే అవకాశం కల్పిస్తుంది. కోర్టు అంటే కేవలం కేసులు, విచారణలే కాకుండా మానవీయ విలువలు కూడా ఉంటాయని చాటిచెబుతున్నారు. ప్రతీ సమస్యకు ఎక్కడో ఒక చోట పరిష్కారం ఉంటుందని, విడిపోవడమే పరిష్కారం కాదని ఆమే కక్షిదారులకు వివరిస్తున్నారు. వారిలో ఉన్న నిరాశ నిస్పృహలను తొలిగిస్తూ, రేపటి అందమైన జీవితంపై ఆశలు చిగురించేలా చేస్తున్నారు.

వీరు చూపిన దారిలో మరికొంతమంది న్యాయాధికారులు అడుగులు వేసే అవకాశాలు లేకపోలేదు.

మహిళ అదృశ్యం

కోస్గి రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): పేట జిల్లా కోస్గి మండల పరిధిలో మహిళ అదృశ్యమైన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇనుప చిన్న పకీరప్ప తన భార్య మంగమ్మ బుధవారం కోస్గి ఆసుపత్రికి వెళ్లి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లో, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో పకీరప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం

మహమ్మదాబాద్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : అన్నతమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్యన ఉన్న భూతగాదాలో విషయంలో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన మహ మ్మదాబాద్ మండలం గాధిర్యాల్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామ స్థుల కథనం ప్రకారం శిలం అంజిలయ్య అనే వ్యక్తికి అన్నదమ్ములకు, అక్కాచెల్లెళ్ల మధ్య కొంత కాలంగా భూతగాదాలు ఉన్నాయి. బా ధితుడి తండ్రి హన్మయ్య పేరు మీద ఉన్న భూమిని కొడుకులతో తో పాటు కూతురులకు భూమిలో భాగం ఇవ్వడంతో గొడవలు మొదల య్యాయి. ఈ విషయంలో మాటామాటా పెరగడంతో గురువారం సాయంత్రం శిలం అంజిలయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యాయ తాన్నకి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రకి తరలించారు

మహారాష్ట్ర దొంగల ముఠా పట్టివేత

- ఏడుగురి అరెస్టు, నిందితుల్లో ఇద్దరు బాలికలు
- ఆరు తులాల బంగారం, కారు, మూడు ఫోన్లు స్వాధీనం
- వెల్లడించిన డీఎస్పీ వెంకటేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : బంగారం దుకాణంలో చోరీకి పాల్పడిన మహారాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్నట్లు డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు. వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘటన వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. ఈ నెల 3వ తేదీన కొత్తకోట పట్టణంలోని హనుమాన్ జ్యువెలరీ దుకాణం యజమాని శివ ఉదయం 10 గంటల సమయంలో గుమాస్తాలకు బాధ్యతలు అప్పగించి పని మీద మహబూబ్‌నగర్‌కు వెళ్లారు. 11 గంటల సమయంలో ముగ్గురు మహిళలు ముగ్గురు చిన్నారులతో కలిసి దుకాణానికి వచ్చారు. బంగారం బేరం చేస్తున్నట్లు నటిస్తూ గుమాస్తాల దృష్టి మళ్లించారు. అదే సమయంలో వారి వెంట ఉన్న బాలిక 60 గ్రాముల విలువైన బంగారం బిస్కెట్‌ను తస్కరించింది. ఆ తర్వాత అందరూ అక్కడి నుంచి జారుకున్నారు. ఈ సంఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మహారాష్ట్రకు చెందిన దొంగల ముఠా చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ముఠాలో మొత్తం ఏడుగురు ఉండగా, వారిలో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నారు. వారు ముందుగా కొత్తకోట పట్టణంలోని ఓ లాడ్జీలో రూమ్ తీసుకుని బస చేశారు. పక్కా పథకం ప్రకారం మహిళలను దుకాణానికి పంపిం చి బంగారం చోరీకి పాల్పడ్డారు. సీసీ ఫుటేజీని పరిశీలించడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానం తో ముఠాను పట్టుకున్నారు. వారిలో మహారాష్ట్రకు చెందిన నందకిషోర్, రోహిత్ మశ్చీంద్ర దుకాలే, ఆకాశ్ అన్‌ఖుష్ పదుల్కర్, సోనాలి అంకుష్ పడల్కర్, నిర్మల భాయ్‌కాలేతో పా టు, ఇద్దరు బాలికలు ఉన్నారు. వారి నుంచి ఆరు తులాల బంగారం, స్విఫ్ట్ డిజైర్ కారు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి దొంగల ముఠాను పట్టుకున్న కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్ఐ ఆనంద్, సీసీఎస్ ఎస్ఐ సత్యనారాయణ, మహిళా కానిస్టేబుల్ ప్రవళికలను ఎస్పీ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.


మిడ్జిల్‌లో ఫార్మేషన్ రోడ్డు పనులు చేస్తున్న కూలీలు

ఆంధ్రజ్యోతి విజిట్


'ఆంధ్రజ్యోతి' వెళ్లడంతో టెంట్ వేస్తున్న సిబ్బంది

నీడ నీరు లేదు

- పని ప్రదేశంలో కనిపించని వసతులు
- ఎండలో అల్లాడిపోతున్న 'ఉపాధి' కూలీలు
- ఇంటి నుంచే బాటిళ్లలో తాగు నీరు
- అందుబాటులో లేని మెడికల్ కిట్లు
- 6 వారాలుగా అందని కూలీ డబ్బులు
- 'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో వెల్లడైన వాస్తవాలు

ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువలో నమోదవుతున్నాయి. మండుతున్న ఎండలో ఉపాధి హామీ కూలీలు అల్లాడిపోతున్నారు. పని ప్రదేశంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నీడ, నీటి వసతులను ఏర్పాటు చేయడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే మెడికల్ కిట్లు కూడా అందుబాటులో ఉండటం లేదు. అలాగే తప్పనిసరిగా ఉండాల్సిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను అరకొరగానే ఉంచుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను 'ఆంధ్రజ్యోతి' గురువారం చేసిన విజిట్ చేసింది. కూలీలతో మాట్లాడింది. ఆ వివరాలు మీ కోసం...

- నెట్‌వర్క్ (ఆంధ్రజ్యోతి)

మహబూబ్‌నగర్/ మిడ్జిల్ ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రతీ రోజు దాదాపు 17 వేల మంది కూలీలు ఉపాధిహామీ పనులు చేస్తున్నారు. మిడ్జిల్ మండల కేంద్రంతో పాటు, గండీడు మండలంలోని చిన్నవార్వాల్, పెద్దవార్వాల్, జడ్చర్ల మండలంలోని గంగాపూర్, నవాబ్‌పేట మండలంలోని రుద్రారం, అమ్మాపూర్, రాజాపూర్ మండల కేంద్రం, మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేసింది. ఆయా ప్రాంతాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలో పని చేస్తున్న కూలీలకు కనీస వసతులు లేవు. తాగునీరు అందుబాటులో ఉంచకపోవడంతో ఇళ్ళ నుంచి బాటిళ్లలో నీరు తీసుకెళ్లాల్సిన పరిస్థితి కనిపించింది. తీసుకెళ్లిన లీటర్, రెండు లీటర్ల నీటినే కొసిరి కొసిరి తాగాల్సిన దుస్థితి నెలకొన్నది. ఎండలో పని చేసి అలిసి పోయి కొద్ది సేపు సేద తీరుదామంటే నీడ నిచ్చే టెంట్లు కూడా ఏర్పాటు చేయలేదు. అసలు టెంట్ల సరఫరా కొన్నేళ్లుగా నిలిచి పోయినట్లు తెలిసింది. పని సమయంలో గడ్డపార, పార తగిలి కూలీలు గాయపడితే మెడికల్ కిట్లు కూడా అందుబాటులో లేవు. ఇన్ని సమస్యల నడుమ పనిచేస్తున్న వారికి ఆరు వారాలుగా కూలి డబ్బులు కూడా అందడం లేదు. ఎండల నేపథ్యంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కూలీలు పని చేస్తున్నారు.

తల్లులకు బదులు ఇంటర్ విద్యార్థులు

గండీడ్ మండలం చిన్నవార్వాల్, పెద్దవార్వాల్‌లో 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేసింది. ఈ గ్రామాల్లో భూ అభివృద్ధి పనులు కొన సాగుతున్నాయి. ఒక్కో గ్రామంలో 60 నుంచి 70 మంది కూలీలు పనిచేసున్నారు. ఈ రెండు గ్రామాలలో నలుగురు ఇంటర్ చదివిన యువతులు పనిచేస్తున్నారు. ఇదేమని అడిగితే తమ తల్లులు ఆసుపత్రులకు వెళ్ళారని, వారి స్థానంలో తాము పనిచేస్తున్నామని చెప్పారు. మస్టర్‌లో హాజరు మాత్రం వాళ్ళ తల్లులు పనిచేసి నట్లుగానే వేస్తున్నారు. ఇటీవల ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు ఉపాధి పనులు చేస్తుండటం గమనార్హం. అధికార యంత్రాంగం పర్యవేక్షణ లోపం వల్లే పథకం పక్కదారి పడుతుంద న్న విషయం స్పష్టం అవుతోంది.

ట్యాంకర్ నీళ్ళతో ఇబ్బంది

మిడ్జిల్ మండల కేంద్రంలో పంట పొలాలకు ఫార్మేషన్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఇక్కడ 180 మంది కూలీలు పని చేస్తున్నారు. తాగునీటి వసతి కోసం గ్రామపంచాయతీ ట్యాంకర్‌ను ఏర్పాటుచేశారు. బోరుబావుల నుంచి నీటిని నింపుకుని వస్తున్నారు. ట్యాంకర్‌లో చిలుము కలిసిన నీరు వస్తుండటంతో తాగేందుకు కూలీలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఇంటి నుంచి బాటిళ్లలో నీరు తెచ్చుకుంటున్నారు. పని ప్రదేశంలో ఒకే ఒక్క 4 మీటర్ల టెంట్‌ను 'ఆంధ్రజ్యోతి' విజిట్‌కు వెళ్ళిన సమయంలో ఏర్పాటు చేశారు. దానికింత 20 మంది కూడా కూర్చోలేని పరిస్థితి. కూలీలకు నాలుగునుంచి ఆరు వారాలుగా కూలీ డబ్బులు అందడం లేదు.

అందుబాటులో లేని మెడికల్ కిట్లు

ఎండలో పని చేస్తున్న కూలీలు డీహైడ్రేషన్‌తో అస్వస్థతకు గురైతే తాగించేందుకు ఒక్కో పని ప్రదేశంలో 10 నుంచి 15 ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుతున్నారు. ఎక్కడా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎక్కువ మంది కూలీలు ఒకే చోట పనిచేస్తుండటంతో తరుచూ గడ్డపారలు తగిలి గాయపడుతుంటారు. వాహనాలు కూడా వెళ్లలేని గుట్టలు, అటవీ ప్రాంతాల్లో పని ప్రదేశం నుంచి ఆసుపత్రికి వెళ్ళాలంటే గంటల సమయం పడుతుంది. అప్పటివరకు ప్రథమ చికిత్స చేసేందుకు అవసరమైన మెడికల్ కిట్లు పని ప్రదేశంలో ఉంచడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనల ప్రకారం కూలీలకు వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. అలాగే నాలుగు నుంచి ఆరు వారాలుగా పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బులను వెంటనే విడుదల చేయాలని కూలీలు కోరుతున్నారు.


ఉపాధి పనులకు వెళుతున్న కూలీలు

ఎక్కువ సమయం పనిచేసినా..



పని ప్రదేశంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉండాల్సి వస్తోంది. ఎక్కువ సమయం పని చేసినా కూలీ డబ్బులు రాక నెల రోజులు కావస్తోంది. ఇంటి నుంచే బాటిళ్లలో తాగు నీటిని తెచ్చుకుంటున్నాం. పని ప్రదేశం లో నీడ కోసం ఏర్పాటు చేసిన గ్రీన్ మ్యా ట్ కూలీలకు సరిపోవడం లేదు. 11 గంటల వరకు పని చేయాల్సి ఉన్నా, మస్టర్ రాసే వరకు అక్కడే ఉంటున్నాం. దీంతో మధ్యాహ్నం ఒంటి గంట వరకు అక్కడే ఉండాల్సి వస్తోంది.

- దుబ్బ లక్ష్మమ్మ, బోయిన్‌పల్లి

అరకొర వసతులతో అవస్థలు


ఖిల్లాఘణపురం మండలం, కుంట ముందరి తండాలో భూమిని చదును చేస్తున్న ఉపాధి కూలీలు

వనపర్తి రాజీవ్ చౌరస్తా (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేసింది. పెబ్బేరు మండలంలోని జనుంపల్లి, ఖిల్లాఘణపురం మండలంలోని రుక్కనపల్లి, షాపూర్, దొంతికుంట తండా, ముందరికుంట తండా, అమరచింత మండలంలోని పామిరెడ్డిపల్లి, పానుగల్లు మండలంలోని దావాజిపల్లి, రాయినిపల్లి, వనపర్తి మండలంలోని దత్తాయపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పనులను 'ఆంధ్రజ్యోతి' పరిశీలించింది. కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నది. పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయక పోవడంతో కూలీలు చెట్ల కింద సేద తీరాల్సి వస్తోంది. భోజనం కూడా అక్కడే చేయాల్సి వస్తోంది. మంచినీరు అందుబాటులో లేకపోవడంతో కూలీలు ఇంటి నుంచి బాటిళ్లలో నీరు తెచ్చుకుంటున్నారు. మరి కొన్ని చోట్ల బోరు బావుల నుంచి నీరు తెచ్చుకుంటున్నారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ కూడా అరకొరగానే ఉంటోంది. ప్రథమ చికిత్స కిట్లు కూడా కొన్ని చోట్లే ఉన్నాయి. వనపర్తి జిల్లాలో 122 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. ఇందులో యాక్టివ్ జాబ్ కార్డులు 70 వేలు ఉండగా, ప్రతీ రోజు సగటున 6,989 మంది కూలీలు పనులకు వస్తున్నారు. అయితే ఆరు వారాలుగా వేతనాలు తమ ఖాతాల్లో జమ కావడం లేదని కూలీలు తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీ వరకు కూలీలకు నగదు చెల్లించినట్లు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు చెప్తున్నారు. వారం వారం వేతనాలు చెల్లించాలని కూలీలు కోరుతున్నారు. వేతనాలు చెల్లింపులో జాప్యం జరిగితే ఇల్లు గడవడం కష్టం అవుతుందని మహిళా కూలీలు చెప్పారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి. సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. టెంటు వేసి నీడను కల్పిస్తున్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలి. పే స్లిప్పులు ఇవ్వాలి. ఎండల తీవ్రత పెరుగుతోంది కాబట్టి, అందుకు అనుగుణంగా పని వేళలను మార్చాలి.

- నాగమణి , షాపూర్ గ్రామం, ఖిల్లాఘణపురం మండలం

తాగునీటి సౌకర్యం కల్పించాలి



పని చేసే చోట తాగునీరు లేకపోవడంతో ఇబ్బందులు తప్పట్లేదు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా ఇవ్వడం లేదు. సేద తీరడానికి కూర్చోవడానికి, భోజనం చేసేందుకు టెంటు కూడా ఏర్పాటు చేయలేదు. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించడంతో పాటు, సకాలంలో వేతనాలు చెల్లించాలి.

- యుగంధర్, దత్తాయిపల్లి, వనపర్తి మండలం :

పని వేళలు మార్చాలి



ఉపాధి కూలీ పని వేళలు మారిస్తే బాగుంటుంది. ఉదయం 8 గంటల నుంచి ఎండ తీవ్రం అవుతోంది. దీంతో పని చేయడం కష్టం అవుతోంది. కాబట్టి ఉదయం 6 నుంచి 10 గంటల వరకే పనులు చేసుకునే అవకాశం కల్పించాలి. వారం వారం వేతనాలు చెల్లించడంతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పించాలి.

- లాలు గౌడ్, దవాజీపల్లి గ్రామం, పాన్‌గల్ మండలం :

టెంట్లు లేవు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందవు



పని చేసే చోట నీడ కోసం టెంట్లు వేయలేదు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా ఇవ్వడం లేదు. ఎండలు విపరీతంగా పెరుగుతున్నాయి. అధికారులు స్పందించి కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. కూలీ డబ్బులు కూడా వారానికి ఒకసారి చెల్లించాలి.

- అనంతమ్మ, పామిరెడ్డిపల్లి గ్రామం

వారం వారం వేతనాలు చెల్లించాలి



ఉపాధి కూలీలకు వారం వారం వేతనాలు చెల్లించాలి. గత ఏడాది ఉపాధి పనులు చేసినా కూలీ డబ్బులు రూ.2500 ఇప్పటికీ రాలేదు. డబ్బుల కోసం ఎవరిని అడిగినా స్పందించట్లేదు. అందుకే కూలీ డబ్బులు వారం వారం చెల్లించాలి.

- అల్లెన్న, జనంపల్లి గ్రామం, పెబ్బేరు మండలం :


పెద్దకొత్తపల్లి మండలం చెన్నపురావుపల్లి గ్రామంలో ఎండలోనే కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు


బిజినేపల్లి మండలం నందివడ్డెమాన్‌లో మండుటెండలో పని చేస్తున్న ఉపాధి కూలీలు

మండుటెండలో మాడిపోతున్నాం

కందనూలు (ఆంధ్రజ్యోతి) ఏప్రిల్ 10: నిలువ నీడ లేక మండుటెండలో మాడిపోతున్నామని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లి, తెలకపల్లి, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి మండలాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేసింది. పని ప్రదేశాల్లో కూలీలకు నిలువ నీడ కూడా లేదు. కనీసం తాగడానికి నీరు కూడా కరువైంది. సంబంధిత అధికారులు రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న పనులను మాత్రమే నామమాత్రంగా పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని ప్రదేశంలో ఏర్పాటు చేయాల్సిన వసతులు కన్పించలేదు. కూలీలు తాగునీటి ఇళ్ల నుంచే ప్లాస్టిక్ బాటిళ్లలో తెచ్చుకుంటున్నారు. టెట్లు లేకపోవడంతో చెట్ల నీడన సేద తీరుతున్నారు. నల్లమల ప్రాంతంలో ఉపాధి హామీ పను లు చేస్తున్న కూలీలను పట్టించుకునే వారే కరువయ్యారు.


పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఎండలోనే కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు

కూలీ డబ్బులు చెల్లించాలి



రెండు నెలలుగా ఉపాధి హామీ పనులకు కూలి డబ్బులు రావడం లేదు. వెంటనే చెల్లించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పని ప్రదేశంలో ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలి. ఉపాధి హామీ పనులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి వేసవిలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.

- హరికృష్ణ, నందివడ్డెమాన్, బిజినేపల్లి

ఎలాంటి వసతులూ లేవు



ఉపాధి హామీ పనుల దగ్గర ఎలాంటి వసతులూ కల్పించడం లేదు. పనులు చేస్తూ గాయపడితే ప్రథమ చికిత్సకు అవసరమైన మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. చేసిన పనులకు రెండు నెలలైనా డబ్బులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం.

- విష్ణువర్ధన్‌రెడ్డి, రాంరెడ్డిపల్లి, తెలకపల్లి మండలం :


కోస్గి మండలం నాచారంలో అరకొరగా ఏర్పాటు చేసిన షేడ్‌నెట్

బోరు నీరే కూలీలకు దిక్కు

నారాయణపేట (ఆంధ్రజ్యోతి) : పని ప్రదేశంలో తాగునీరు కరువైందని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలం నాచారం, మక్తల్ మండలంలోని చిట్యాల, ధన్వాడ మండల కేంద్రం, దామరగిద్ద మండలంలోని ఉడుమల్‌గిద్ద, కృష్ణ మండల కేంద్రం, మద్దూరు మండలంలోని నందిపాడు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలను 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేసింది. ఆయా ప్రాంతాల్లో నీరు అందుబాటులో లేకపోవడంతో కూలీలు సమీపంలోని బోర్ల నుంచి బిందెల్లో నీరు తెచ్చుకుంటున్నారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో అవి కొద్ది సేపటికే వేడెక్కుతున్నాయి. దీంతో దాహం తీరడం లేదని కూలీలు తెలిపారు. నీడ కోసం షేడ్ నెట్లు ఏర్పాటు చేసినా ఉక్కపోతతో కూలీలు ఇబ్బంది పడుతున్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం ప్రధాన సమస్యగా కనిపించింది. కోస్గి మండలం నాచారం శివారులో కొనసాగుతున్న మట్టి తీత పనుల్లో 150 మంది కూలీలు పనులు చేస్తూ కనిపించారు. సమీపంలోని బోరు నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నారు. షేడ్ నెట్ ఉన్నా సరైన నీడ ఇవ్వడం లేదు. మక్తల్ మండలం చిట్యాల శివారులో కూలీలు 9.5 ఎకరాల్లో ఎర్తింగ్ బైండింగ్ పనులు చేస్తున్నారు. ఉదయం ఎనిమిది నుంచి పదకొండు గంటల వరకు 174 మంది కూలీలు పని చేస్తూ కనిపించారు. బోరు నుంచి బిందెల్లో కూలీలే నీరు తెచ్చుకున్నారు. ఓ చెట్టుకు షేడ్ నెట్‌ను మొక్కుబడిగా కట్టారు. ధన్వాడలో ఉపాధి పనులకు 150 మంది కూలీలు హాజరయ్యారు. కూలీలకు నీడ ఏర్పాటు చేయ్యలేదు. తాగునీటి సౌకర్యం లేదు. ఎండలో పనుల కోసం రెండు కిలోమీటర్లు నడిచి వస్తున్నారు. దామరగిద్ద మండల పరిధిలోని ఉడ్మల్‌గిద్దలో పని ప్రదేశంలో టెట్లు ఏర్పాటు చేయలేదు. కూలీలు బిందెలతో బోరు నీటిని తెచ్చుకుంటున్నారు. కృష్ణలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతంలో షేడ్‌నెట్ ఏర్పాటు చేశారు. కూలీలు బోర్ల నుంచి బిందెల్లో నీరు తెచ్చుకుంటున్నారు. మద్దూర్ మండలంలోని నందిపాడ్ వద్ద కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద అధికారులు తాగునీటి సౌకర్యం కల్పించలేదు. దీంతో కూలీలే నీరు తెచ్చుకున్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి.


మక్తల్ మండలం చిట్యాలలో ఉపాధి పనుల్లో కూలీలు


కోస్గి మండలం నాచారంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు

పదేహేను ఏళ్లుగా 'ఉపాధి' పనులు

పదిహేను సంవత్సరాలుగా ఉపాధి హామీ పనులు చేస్తున్నాను. ఎండను దృష్టిలో ఉంచుకొని ఉదయం ఎడున్నర నుంచి పదకొండు గంటల వరకు పని చేస్తున్నాం. తాగేందుకు నీటి వసతి కల్పించలేదు. బోర్ల నుంచి బిందెతో తాగు నీరు తెచ్చుకుంటున్నాం. షేడ్‌నెట్ ఉన్నా పెద్దగా నీడ ఉండటం లేదు. ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచారు.

- బిజ్జారం వెంకటయ్య, నాచారం, కోస్గి మండలం


ఉండవెల్లి మండలం బొంకూరులో నీడ కోసం ఏర్పాటు చేసిన షేడ్‌నెట్

కూలీలకు అందని డబ్బు

గద్వాల (ఆంధ్రజ్యోతి) ఏప్రిల్ 10: దాదాపు నెలన్నర రోజులుగా కూలి డబ్బులు అందడం లేదని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేసింది. ఎర్రవల్లి మండలం మినహా ధరూర్, మల్దకల్, అయిజ, ఉండవెల్లి, మానవపాడు మండలాల్లో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలు ఉదయాన్నే పనులకు వెళ్లి మధ్యాహ్నం వరకు ముగించుకొని ఇళ్లకు వెళ్తున్నారు. అయితే పని ప్రదేశంలో తాగేందుకు నీరు ఏర్పాటు చేయకపోవడంతో కూలీలే బాటిళ్లలో నీరు తెచ్చుకుంటున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు చురుకుగా ఉన్న గ్రామాల్లో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తున్నారు. నీడ సౌకర్యం కల్పిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు చురుకుగా లేని చోట్ల ఏర్పాట్లు చేయడం లేదు. అయితే దాదాపు నెలన్నర రోజుల నుంచి తమ ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని కూలీలు వాపోయారు.

కుటుంబం గడుస్తోంది



ఉపాధి హామీ పనులు కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నాయి. వ్యవసాయ పనులు లేని ఈ రోజుల్లో ఉపాధి కూలీతోనే కుటుంబం గడుస్తోంది. పనుల దగ్గర మంచినీరు, నీడ సౌకర్యం కల్పిస్తున్నారు. కానీ కూలీ డబ్బు ఆలస్యంగా వేస్తున్నారు. సకాలంలో ఖాతాల్లో డబ్బులు వేస్తే బాగుంటుంది.

- రాముడు, బొంకూరు, గద్వాల జిల్లా

న్యూస్ బాక్స్

17న కాంట్రాక్ట్ పోస్టులకు ఇంటర్వ్యూలు

● డీఎంహెచ్‌వో డాక్టర్ సిద్దప్ప

గద్వాల న్యూటౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): నేషనల్ హెల్త్‌మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) క్రింద 2 కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పోస్టుల భర్తీకి ఈనెల 17న డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో సిద్దప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఎన్‌ఎం మాలజిస్ట్-1 (అవుట్ సోర్సింగ్), పిడియాట్రిషన్-1 (కాంట్రాక్ట్)పద్ధతిలో అర్హులైన అభ్యర్థులకు నియామకపరీక్ష 17న ఇంటర్వ్యూలు డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించనున్నామని తెలిపారు.

అయిజలో అంతర్జాతీయ మహిళా కబడ్డీ పోటీలు

అయిజటౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): అయిజ పట్టణంలో అంతర్జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలు ఫ్రెండ్స్ ఏసు యువసేన ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14, 15తేదీల్లో నిర్వహించనున్నామని ఏసు, అంజి, రాజు, దేవరాజు, ఎర్రన్న, స్నేహరాజు, దేవరాజు తెలిపారు.

పొరపాట్లు లేకుండా చూడాలి

మానవపాడు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం మీసేవ కేంద్రాల్లో సర్వీసులు అందుబాటులో ఉంచింది ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రజలకు సేవలు అందించాలని తహసీల్దార్ జ్యోతి శ్రీనివాస్‌శర్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మీసేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆన్‌లైన్ సేవల్లో ఎలాంటి పొరపాట్లు చేయకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని, విద్యార్థులకు సర్వీసు చేసే ప్రభుత్వం నిర్ణయించిన రుసుము తీసుకోవాలన్నారు. ఈపరిశీలనలో మీసేవా నిర్వాహకులు సాదిక్, గఫర్, పవన్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజోలి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుగ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రాజోలి విద్యుత్ శాఖ ఏఈ సందీప్‌కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయటంలో భాగంగా నేడు రాజోలి మండలం పరిధిలోని 33/11 కేవీ పెద్దతాండ్రపాడు సబ్ స్టేషన్ ఫీడర్ మెయింటెనెన్స్ మరమ్మతులు చేయడం, విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నారు. ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు మండలంలోని ముండ్లదిన్నె, పెద్దతాండ్రపాడు గ్రామాలకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

గద్వాల పట్టణంలో..

గద్వాలఅర్బన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపం 11కేవీ హౌసింగ్‌బోర్డు ఫీడర్ పరిధిలో చెట్ల నరికివేతతో పాటు ఏబీ స్విచ్‌లను అమర్చుతున్నందున ఈనెల 11వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో 11కేవీ ఫీడర్ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, జమ్ములమ్మ టెంపుల్, టీచర్స్ కాలనీ, జమ్ములమ్మ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, దీనికి ప్రజలు, వినియోగదారులు, వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.

దువాసిపల్లిలో పిడుగుపాటు



పిడుగుపడి కాలిపోతున్న టెంకాయచెట్టు

ఎర్రవల్లి, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దువాసిపల్లిలో గురువారం రాత్రి పిడుగుపడింది. సాయంత్రం గాలితో పాటు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఆ సమయంలో దువాసిపల్లిలో కుర్వ ఈశ్వర్ ఇంటిముందు ఉన్న టెంకాయచెట్టుపై పిడుగుపడింది. దీంతో చెట్టు కాలిపోయింది. పిడుగుపడిన సమయంలో ఆరు బయట ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. నడిగ్రామంలో పిడుగుపడటంతో గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు.

ప్రైవేట్ ఫీజులు నియంత్రించేరా?

» ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించిన విద్యా కమిషన్

అయిజ టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు మార్చి 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యావ్యవస్థను ప్రక్షాళన చేద్దామంటూ ప్రకటించారు. అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారంటూ జిల్లాకేంద్రాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందించారు. అలాగే రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అయితే ప్రైవేటు ఫీజులను నియంత్రించాలి అంటూ కొన్నేళ్లుగా పేరెంట్స్ సంఘాలు ఆందోళనలు చేపడుతున్నాయి. వీటిని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం రాష్ట్రమంత్రి శ్రీధర్‌బాబు అధ్యక్షతన 2024సెప్టెంబర్‌లో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేసింది. ప్రైవేటు పాఠశాలల్లో తరగతుల వారీగా ఫీజుల వసూళ్లపై సమగ్ర విచారణ అనంతరం 2025 జనవరిలో ఉపసంఘం ప్రత్యేక కమిషన్‌ను లేదా ప్రత్యేక చట్టం కానీ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. దీంతో తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం.



ఫీజుల నియంత్రించాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘం నాయకులు (ఫైల్)

ఏటా ఫీజుల పెంపు

ప్రైవేటు విద్యాసంస్థల్లో ఏటా 15నుంచి 20శాతం ఫీజుల పెంపుపై పేరెంట్స్ సంఘాలు ప్రభుత్వం, ఉపసంఘం దృష్టికి తెచ్చారు. జీవో నెంబర్ 91 ప్రకారం ప్రతీ జిల్లాలో కలెక్టర్లు చైర్మన్‌లుగా ఉండే ఫీజుల నియంత్రణ కమిటీ (డీఎఫ్ఆర్‌సీ)లకు గతంలో ఫీజులను నియంత్రించే అధికారం ఉన్నప్పటికీ, ఆ అధికారం ఆ కమిటీలకు లేదని 2016లో కోర్టుతీర్పు ఇవ్వటంతో ప్రైవేటు ఫీజుల నియంత్రణకు అడుపులేకుండా పోయింది. దీంతో లోతైన అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం 2024లో విద్యాకమిషన్‌ను ఏర్పాటుచేసింది. గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు కొనసాగుతున్న ఫీజుల వసూళ్లపై నివేదికను కోరింది. ఈ మేరకు కమిషన్ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి అభిప్రాయాలను సేకరించింది. అలాగే మండల, జిల్లాస్థాయిలో ఏటా 20శాతానికి మించి ఫీజులు పెంచుతున్నట్లుగా కమిషన్‌కు నివేదికలు అందాయి. అనంతరం ఈఏడాది జనవరిలో విద్యాకమిషన్ ఫీజుల నియంత్రణకు ప్రత్యేకచట్టం చేయాలని ప్రభుత్వానికి నివేదించింది. దీని ఆధారంగానే ప్రభుత్వం చర్యలకు ఉపక్రమిస్తున్నది.

నియంత్రణ ఉండాల్సిందే..



ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ ఉండాలి. సరైన వ్యవస్థ లేకపోవటం వల్లే ఇష్టారీతిన యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నారు. గద్వాలలో పేరున్న ప్రైవేటు పాఠశాలలలో పిల్లలను చదివించాలంటే రూ.120 లక్షల నుంచి రూ.1.50 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. పేదవారు ఇంత ఫీజు కట్టలేక పిల్లలను చదివించలేకపోతున్నారు.

- తిమ్మప్ప పేరెంట్, బింగిదొడ్డి, అయిజ

ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు



జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజుల పట్ల ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. 2025-26 విద్యాసంవత్సరం నుంచి ఆయాపాఠశాలలపై నిఘా ఉంచుతాం. స్పష్టమైన ఆధారాలతో తల్లిదండ్రులు ఫిర్యాదులు చేస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటాం.

- అబ్దుల్ ఘని, డీఈవో

ఉపాధి పనుల వివరాలు సిద్ధం చేయాలి

● అధికారులకు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ సంతోష్

గద్వాలన్యూటౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులకు సంబంధించిన పూర్తి వివరాలు, రిజిస్టర్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ సమావేశహాలులో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులపై అధికారులకు జిల్లాస్థాయి ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనుల పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్దఎత్తున చేపట్టేందుకు కూలీలను మొబిలైజ్ చేయాలని, వంద రోజుల పనిదినాలు కల్పించాలని సూచించారు. ప్రతీ పనికి సంబంధించిన అన్ని రిజిస్టర్లు, ప్రాథమిక రికార్డులను సిద్ధం చేయాలని చెప్పారు. మూడు సంవత్సరాల పనుల వివరాలు, సంవత్సరాల వారీగా, ప్రతీ పని పూర్తయ్యిందా.. లేదా పెండింగ్‌లో ఉందా అనే వివరాలు పంచాయతీ కార్యదర్శుల దగ్గర ఉండాలన్నారు. ప్రతీ పనికి సంబంధించిన అంచనాలు సక్రమంగా రూపొందించాలని, వాటిపై కార్యదర్శులకు పూర్తి అవగాహనఉండాలన్నారు. తోటలు, చెరువులు, నీటినిల్వలు, రోడ్లు వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కూలీరేటు రూ.300 నుంచి రూ.307లకు పెంచినట్లు తెలిపారు. ఈనెల 20నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు రిజిస్టర్ల తనిఖీ ఉంటుందని చెప్పారు. రిజిస్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైనవారికి మాత్రమే ఎంపిక చేయాలన్నారు. లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. రాజీవ్ యువ వికాస కార్యక్రమాన్ని యువత అభివృద్ధికి ప్రభావవంతంగా అమలుచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని గట్టు, కేటిదొడ్డి, మల్దకల్ మండలాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా ఉన్నందున, ఇలాంటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇన్‌చార్జి డీపీవో నాగేంద్రం, అధికారులు ఉన్నారు.

ప్రతీ కూలీకి ఉపాధి పనులు కల్పించాలి



ఉపాధి పనుల హాజరును పరిశీలిస్తున్న డీఆర్‌డీవో నర్సింగరావు

● డీఆర్‌డీవో నర్సింగరావు

వడ్డేపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా అర్హులైన ప్రతీ కూలీకి పని కల్పించాలని డీఆర్‌డీవో, అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. మండలంలోని కొంకల, రామాపురం, జక్కిరెడ్డిపల్లి గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎన్ఆర్ఈజీఎస్) పనులతో పాటు పౌల్ట్రీ షెడ్, హార్టికల్చర్లను గురువారం అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన కలెక్టర్ ఆయాగ్రామాల్లో ఉపాధి కూలీల హాజరురిజిస్టర్లను పరిశీలించారు. కూలీలకు ఎండ లేకుండా అన్నివసతులు కల్పించాలని, వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా నిర్దేశించిన పనివేళలకు అనుగుణంగా పనులు పూర్తి చేయించాలని మండలస్థాయి అధికారులకు సూచించారు. ఉపాధి కూలీలకు సకాలంలో ప్రభుత్వం నిర్దేశించిన కూలీని అందజేయాలన్నారు. గ్రామాల్లో ఉపాధి పనులతో పాటు పౌల్ట్రీ షెడ్లు హార్టికల్చర్లకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

మీసేవ కేంద్రాల్లో అధిక చార్జీలు వసూలు చేయొద్దు

● ఈడీఎం శివ

కేటీదొడ్డి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మీసేవ కేంద్రాల్లో అధిక ధరలు వసూలు చేయరాదని ఈడీఎం శివ అన్నారు. గురువారం మండలంలోని కుచినెర్ల గ్రామంలో ఉన్న మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిటిజన్‌చార్ట్ నోటీస్‌బోర్డు, సర్టిఫికెట్ రిజిస్టర్, బోర్డ్‌పై కాల్ సెంటర్ నంబర్లను ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరాతీశారు. ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించకుండా మీసేవలపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా నిర్దేశించిన డబ్బులు మాత్రమే తీసుకోవాలన్నారు. అధికంగా డబ్బులు తీసుకుంటే మీసేవ కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ధరల పట్టికలో వివరాలు కేంద్రాల్లో తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మీసేవ నిర్వాహకుడు వెంకటేశ్ ఉన్నారు.



కుచినెర్లలోని మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఈడీఎం శివ

సుపరిపాలన, సమగ్ర అభివృద్ధి లక్ష్యం



గద్వాలలోని అయ్యప్ప ఆలయ పరిసరాల్లో బీజేపీ నాయకుల స్వచ్ఛభారత్ కార్యక్రమం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

గద్వాల టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం, ప్రజలకు సుపరిపాలన అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. ఆ దిశగా ప్రధాని మోదీ చేపట్టిన వికసిత భారత్ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. పార్టీ చేపట్టిన గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని 19వ వార్డులో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు లాంఛనంగా ప్రారంభించారు. పార్టీ నిర్దేశించిన కార్యక్రమాల్లో భాగంగా బూత్ కమిటీ బాధ్యులు, కీలక నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ నినాదాలతో ర్యాలీ సాగించారు. విశ్వకర్మ, ఉజ్వల, ముద్ర రుణపథకాల లబ్దిదారులను కలిసి వారు నిర్వహిస్తున్న వ్యాపార వ్యవహారాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక అయ్యప్పస్వామి ఆలయ పరిసరాలను శుభ్రంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామాంజనేయులు, కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధపడాలన్నారు. ఈసందర్భంగా పార్టీ సీనియర్ నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో రాధాకృష్ణారెడ్డి, రామచంద్రారావు, సోమిశెట్టిరవి, వెంకట్రామిరెడ్డి, చిన్నయ్య నాయుడు, శ్రీధర్, గోనెపాండు, మహేష్‌కుమార్, రంజిత్ కుమార్, సురేశ్, జగదీశ్, రామచంద్ర, ప్రవీణ్, ప్రభాకర్, చందు, పవన్ ఉన్నారు.

● ఇంటింటా బీజేపీ జెండా ఎగరాలి

రాజోలి : బీజేపీ గావ్‌చలో - బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా బీజేపీ కార్యకర్తల ఇంటింటా బీజేపీ జెండా ఎగరవేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ శర్మ అన్నారు. మండల కేంద్రమైన రాజోలిలో బీజేపీ మండల అధ్యక్షుడు శశికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన హాజరయ్యారు. మండల అధ్యక్షుడు శశికుమార్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, ఈసీ అంజనేయులు, గట్టురాము, వీరేశ్, గోవిందరాజులు, ఆదివి స్వామి పాల్గొన్నారు.

● గద్వాల టౌన్ : భీమ్ దీక్ష ముగింపు సందర్భంగా ఈ నెల13న తలకొండపల్లిలో నిర్వహించే భయ విమోచన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అతిక్‌ఉర్ రెహమాన్ కోరారు. భయ విమోచన దినోత్సవ పోస్టర్లను గురువారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద స్వేరోస్ అధ్యర్యంలో విడుదల చేశారు. విద్యావ్యాప్తి కోసం స్వేరో నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని రెహమాన్ అన్నారు. ప్రతీ ఇంట్లో పూజగదితో పాటు పుస్తక గది కూడా ఉండాలన్న ఆశయంతో స్వేరోస్ ఫౌండర్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యావ్యాప్తి కోసం దేశ, విదేశాల్లో కొనసాగుతున్న కార్యక్రమాలు అందరికీ గర్వకారణమన్నారు. కార్యక్రమంలో స్వేరోస్ నెట్‌వర్క్ గద్వాల సభ్యులు వీరన్న, జిల్లా ఉపాధ్యక్షుడు రవి, ప్రతినిధులు గోపాలరెడ్డి, ఆశోక్, సుధాకర్, కృష్ణారెడ్డి ఉన్నారు.

● అయిజ టౌన్: కేంద్ర ప్రభుత్వం దేశం కోసం చేసే అభివృద్ధి పనులను ఇంటింటికీ తెలపాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశిరెడ్డిస్వామిరెడ్డి అన్నారు. గురువారం అయిజ పట్టణ అధ్యక్షుడు భగీరథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతీయ జనతాపార్టీని సంస్థాగతంగా అభివృద్ధి చేసేందుకు ప్రతీ బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఎన్నికలు ఏవైనప్పటికీ గెలుపు మాత్రం బీజేపీ అభ్యర్థి గెలిచేలా కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీసీసెల్ రాష్ట్ర కన్వీనర్, నాగరాజు, లక్ష్మణ్ యాదవ్, మనురెడ్డి, వీరేష్, లక్ష్మన్న, మహేష్, భీమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి

గద్వాల సర్కిల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ గద్వాల శివారు నదీఅగ్రహారంలో ఉన్న పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని పీజీ సెంటర్ ఎదుట ఒప్పంద అధ్యాపకులు గురువారం విధులు బహిష్కరించి నిరసనకు దిగారు. వీరికి బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సంఘీభావం ప్రకటించారు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల ఒప్పంద అధ్యాపకుల (అసిస్టెంట్ ప్రొఫెసర్లు) జేఏసీ పిలుపుమేరకు చేపట్టిన ఈ నిరసనలో ఒప్పంద అధ్యాపకులు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించినట్లుగా తమ ఉద్యోగాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, మహేందర్, గోవిందర్ రాజేష్, గణేష్, పార్థ్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.



గద్వాలలోని పీజీ సెంటర్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఒప్పంద అధ్యాపకులు

ఎమ్మెల్యేకు హనుమాన్ శోభాయాత్ర ఆహ్వానం



శోభాయాత్ర ఆహ్వానపత్రాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి అందిస్తున్న నాయకులు

గద్వాలన్యూటౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో 12న జరిగే హనుమాన్ శోభాయాత్రకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేశారు. గురువారం క్యాంపు కార్యాలయం వద్ద కృష్ణమోహన్‌రెడ్డిని కమిటీ సభ్యులు కలిశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మురళి, ఫూచారు చిన్నయ్య, ఆజయ్, కురుమన్న, నవీన్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

స్ఫూర్తిదాయక మహిళా నేత విమల రణదివే

● ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ

గద్వాల టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : బాల్యం నుంచే అభ్యుదయ భావాలను కలిగి స్వాతంత్ర్య పోరాటంతో పాటు పలు కార్మిక పోరాటాల్లో కీలక పాత్ర పోషించిన విమల రణదివే స్ఫూర్తిదాయక మహిళ నాయకురాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ కీర్తించారు. సీఐటీయూ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత విమల రణదివే 110వ జయంతిని గురువారం పట్టణంలోని కృష్ణవేణి సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. దివంగత నాయకురాలి చిత్రపటానికి సీఐటీయూ దాని అనుబంధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నరసింహ, స్వాతంత్ర్య పోరాటంతో పాటు కార్మికవర్గ ప్రయోజనాల్లో సాగిన అనేక ఉద్యమాల్లో జైలు జీవితం గడిపిన విమల రణదివే అధికారులు సూచించిన క్షమాభిక్ష ఆదేశించుకు నిరాకరించిన ధీర నాయకురాలని కొనియాడారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత, జ్యోతి, శ్వేత, నాగమణి, మహేశ్వరి, హేమలత, అనిత ఉన్నారు.

నమూనా ఇంటి నిర్మాణం ప్రారంభం

గట్టు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణం పనులను ఎంపీడీవో చెన్నయ్య, హౌసింగ్ ఏఈ ప్రకాశ్ గురువారం ప్రారంభించారు. వారితో పాటు మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



సీఈ సత్యనారాయణను సన్మానిస్తున్న ఉద్యోగులు

గద్వాల, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డితో ఉద్యోగులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. గురువారం ర్యాలంపాడు రిజర్వాయర్ పరిశీలనకు వచ్చిన ఆయనను ఇరిగేషన్ ఉద్యోగస్తులు కలిసి సన్మానించడంతో పాటు సమస్యలను వివరించారు. ప్రమోషన్లు, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. సూపరింటెండెంట్ ప్రమోషన్లలో కొనసాగుతున్న రోల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని కోరారు. గద్వాలలో జలసౌధ బిల్డింగ్ నిర్మాణం చేయాలని కోరారు. ఈ విషయాలపై సీఈ, ఎస్ఈలు సానుకూలంగా స్పందించారని ఉద్యోగులు తెలిపారు. సీఈని కలిసిన వారిలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు నాగార్జునగౌడ్, జిల్లా కార్యదర్శి బీజాపూర్ అనంద్, రాష్ట్ర కార్యదర్శి వీణన్న, టీఎన్‌జీవో కోశాధికారి విష్ణు, సీపీఎస్ ఉద్యోగుల వనవద రమేష్ కుమార్, జగన్, అర్చిత, బద్రునిసా బేగం, సుధారాణి, బైరెడ్డి సుధాకర్, లింగేశ్వరయ్య, శివారెడ్డి, సోలమాన్ రాజు తదితరులు ఉన్నారు.

పరీక్షలు పక్కాగా నిర్వహించాలి

- పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవోలు

గద్వాల సర్కిల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): గద్వాలలోని పలు పాఠశాలల్లో కొనసాగుతున్న ఎస్ఏ (సమ్మేటివ్ అసెస్‌మెంట్) 2 పరీక్షలను గద్వాల మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్‌గౌడ్ గురువారం పరిశీలించారు. శ్రీసత్యసాయి ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల, గద్వాల శివారు దౌదర్‌పల్లిలో ఉన్న మదర్ ల్యాండ్, బాలికల గురుకుల పాఠశాలలను ఎంఈవో తనిఖీ చేసి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన, పరీక్షల సంబంధించిన వెలువరించాల్సిన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

● ధరూరు : ప్రభుత్వ అన్ని తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎస్ఏ-2 పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని ఎంఈవో రవీంద్రబాబు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం ధరూరు మండల పరిధిలోని ఉప్పేర, జమ్ములపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలు, గార్లపాడు ఎంపీపీఎస్‌ను ఎంఈవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఫైనల్ పరీక్షల రాస్తున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరీక్షలకు సంబంధించిన మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, చివరిరోజు తల్లిదండ్రులతో సమావేశ నిర్వహించిన ఫలితాలు ప్రకటించాలన్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యతతో భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.

డీజే విషయంలో దాడి; పది మందిపై కేసు నమోదు

గద్వాలక్రైం, ఏప్రిల్10(ఆంధ్రజ్యోతి): వివాహం సందర్భంగా డీజే విషయంలో ఇరువర్గాలు తాగిన మత్తులో దాడులు చేసుకోవడంతో 10 మందిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జిల్లాకేంద్రంలోని ఒంటెలపేట కాలనీ గోకారయ్యకట్ట దగ్గర బుధవారం ఓ వివాహ జరుగుతుండగా అందులో డీజే సౌండ్‌ను ఉపయోగించారు. డ్యాన్స్ చేస్తున్న క్రమంలో ఇరువర్గాలు చెందిన 10 మంది దాడులు చేసుకోవడంతో వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. రాత్రి సమయంలో డీజేలు ఉపయోగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

పెంచిన గ్యాస్ ధర తగ్గించాలి

అయిజ టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. పెరిగిన వంటగ్యాస్ ధరలను నిరసిస్తూ గురువారం అయిజలో పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు బాగా తగ్గాయని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం సిలిండర్ పై రూ.50 పెంచడమేమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో అయిజ మండల కార్యదర్శి ఈశ్వర్, నాయకులు వీరేష్, మల్లేష్, వినోద్‌కుమార్, శ్రీనివాసులు, భీమన్న, నాగరాజు పాల్గొన్నారు.

● ధరూరు : గ్యాస్ సిలిండర్ ధర పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేరు నరసింహ డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ ధర పెంపును వ్యతిరేకంగా మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో ఖాళీ సిలిండర్‌లతో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవదాస్, మేకల నరసింహులు, మోషా, రాముడు, ప్రవీణ్, నరసింహ, వినోద్, అంజనేయులు, తిమ్మప్ప ఉన్నారు.